ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, జనవరి 7, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 4

శక సంవత్సరం – 1935, పుష్యం – 17

TUESDAY, THE 7th JANUARY, 2014

13 L.A. XII - III SESSION, VOL— VI No. - 4

17 - Paush, 1935 - S.E.

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
ఉప సభాపతి	:	శ్రీ మల్ల భట్టి విక్రమార్క
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. కిష్టా రెడ్డి శ్రీ జి. వెంకట శేషు శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ కె. రాజ్ కుమార్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీమతి ఆర్. వనితా రాణి శ్రీ పి. నరసింహ శ్రీ బి. కములాకర్ డా.(శ్రీమతి) వై. కామేశ్వరి శ్రీ ఇ. సంజీవ రావు శ్రీ కె. వెంటేశ్వర రావు శ్రీ డి. జగన్ మోహన్ రావు శ్రీ బి. ప్రభాకర రావు శ్రీమతి కె. భారతి శ్రీమతి డి. విజయ కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)

(12వ సమావేశపు మూడవ సమావేశము : పదవరోజు)

మంగళవారము, జనవరి 7, 2014

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. సభా కార్యక్రమము
4. సభా కార్యక్రమము
5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం
6. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, జనవరి 7, 2014

* * *

(ఉదయం 9.00 గంటలకు సభ సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

(సభ సమావేశమైన వెంటనే వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సర్వశ్రీ బాలినేని శ్రీనివాసులు రెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి, జి. శ్రీకాంత్‌రెడ్డి తదితరులు " సమైక్యాంధ్ర" అని రంగు రంగులతో రాసి ఉన్న ఆంధ్రప్రదేశ్ మ్యాపుతో కూడిన ప్లకార్డులు చేతబూని " జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేస్తూ గౌరవ సభాపతి పోడియం దగ్గర నిలుచున్నారు.)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, కె.నారాయణ రెడ్డి తదితరులు " కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులు మరియు పోస్టర్స్‌ను చేతబూని గౌరవ సభాపతి పోడియం దగ్గర నినాదాలు చేస్తూ వచ్చారు.)

(ఈ సందర్భంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి "జై తెలంగాణ" అంటూ తమ స్థానం వద్దకు వచ్చి చేరుకున్నారు.)

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు " కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి " అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని " జై సమైక్యాంధ్ర " అంటూ పోడియం వద్దకు వచ్చి నినాదాలు కొనసాగించారు.)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు, శ్రీ ఇ.దయాకర్ రావు మరికొంతమంది సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుపై సభలో వెంటనే చర్చ చేపట్టాలి అంటూ నినాదాలు చేశారు.)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి " అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ తమ స్థానాల నుంచి లేచి నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్ : సభలో ఈ విధంగా వ్యవహరించడం సబబు కాదు, సభా గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉంటుంది, దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

వాయిదా తీర్మానాలుః

(1) సమైక్యాంధ్ర, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల నేపధ్యంలో కేంద్ర, రాష్ట్రాల వైఖరిపై చర్చను కోరుతూ, శ్రీ ఎస్.సోమ గారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(2) రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలని శాసనసభ తీర్మానించాలని శ్రీమతి వై.ఎస్.విజయమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(పోడియం దగ్గర "జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర" "జై తెలంగాణ" అంటూ సభ్యుల నినాదాలు చేశారు)

(Interruptions)

MR.SPEAKER : Members have to feel their responsibility to the House. Please do not bring such placards into the House. Please go back to your seats. చర్చ కొనసాగించండి, దయచేసి మీ స్థానాల్లో మీరు కూర్చొని చర్చల్లో పాల్గొనండి. నిన్న బీఏసీ సమావేశంలో మీ సభా నాయకులు అందరూ వారు చెప్పాల్సినంత వరకు చెప్పారు. సభలో ప్రతి సభ్యునికి మాట్లాడడానికి అవకాశం ఇస్తాము, మాట్లాడండి.

(పోడియం దగ్గర "జై సమైక్యాంధ్ర, జై జై సమైక్యాంధ్ర" "జై తెలంగాణ" అంటూ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

(పోడియం దగ్గర ఉన్న కొందరు సభ్యులు " We want Justice" " We want Justice " అంటూ నినాదాలు చేయసాగారు.)

The House is adjourned for one hour.

.(The House then adjourned At 9.04 AM)

ఉ.11.40

(The House met again at 11.44 A.M and the Hon'ble Deputy Speaker was in the Chair.)

సభా కార్యక్రమము

(At that juncture, some of the Hon'ble Members belonging to TDP and YSRCP rushed towards the Podium and began raising slogans.)

(కొందరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "జై సమైక్యాంధ్ర" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను అధ్యక్షస్థానంవైపు ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" "జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" అంటూ, తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు తెలంగాణా సభ్యులు "జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు మరియు తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన కొందరు సభ్యులు "తెలంగాణా బిల్లుపై చర్చ జరపాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను తమ తమ స్థానాల్లోనే నిలబడి అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శించారు)

(అదే సమయంలో అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీమాంధ్ర సభ్యులు "జై తెలుగు తల్లి, సమైక్యాంధ్రప్రదేశ్ వర్ధిల్లాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను తమ తమ స్థానాల్లోనే నిలబడి అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శించారు)

MR. DEPUTY SPEAKER: Please sit down. Please sit down. You are only blocking me. Do not block me. మీరు ప్లకార్డులను ప్రదర్శించడమే తప్పు, పైగా చైర్‌ను బ్లాక్ చేసే విధంగా వాటిని పెట్టటం రెండవ తప్పు, దయచేసి ఇలాంటివి చేయకండి.

(Interruptions)

Please sit down. Please take your seats. Whatever it is you are blocking me. స్లోగన్స్ ఇచ్చే బదులు మైకు తీసుకొని మాట్లాడండి. Take mike after resuming your seats. Please take your seats. ఈ రకంగా ప్లకార్డులు పట్టుకొని స్లోగన్స్ ఇవ్వడమనేది సరైనది కాదు, మీరు నిజంగా సమైక్యాంధ్ర గురించి మాట్లాడాలనుకుంటే మీ మీ స్థానాల్లోకి వెళ్ళి మైకు తీసుకొని మాట్లాడండి, సభ పెట్టిందే చర్చించడం కోసం.

(Some of the Hon'ble Members belonging to TDP and YSRCP were displaying placards near the Podium)

(వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన సీమాంధ్ర సభ్యులు "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు కొనసాగించారు)

Do not do that. I am only requesting you. Please resume your seats. మీరు చెప్పాలనుకున్నది సభ రికార్డులలో పొందుపరచబడుతుంది కనుక రాష్ట్రానికంతటికీ ఉపయోగపడే విధంగా అర్థవంతగా చర్చిండానికి ఇక్కడికి వచ్చాం, ఈ విధంగా అంతరాయం కలిగించటం వల్ల ఉపయోగం ఉండదు.

(అంతరాయం)

Once again, I am requesting you to go back to your seats. Those who are standing here may go back to their seats. Whatever you are requesting first you please resume your seats and you can express your views then. Please go back to your seats. This is not the way to express your views. ఒక పద్ధతి ప్రకారం సమయం కేటాయించి సభలో మీ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచేందుకు అవకాశం కల్పించబడుతుంది. ఈ రకంగా మీరు స్లోగన్స్ ఇచ్చి సభను అడ్డుకోవటం వల్ల మీ అభిప్రాయాలను వ్యక్తం చేయకపోగా, ఇతరుల అభిప్రాయాలకు అంతరాయం కలిగిస్తున్నారు, కనుక ఇది సరైనది కాదు.

(Interruptions)

Please go back to your seats. Please resume your seats. Please resume your seats. Please resume your seats. మైకు తీసుకొని మాట్లాడండి, దయచేసి చర్చకు సహకరించండి. స్లోగన్స్ ద్వారా చూపించేది, చెప్పదలుచుకున్నదీ మైకు ద్వారా చెప్పండి, ఈ విధంగా ఎందుకు అంతరాయం కలిగిస్తున్నారో నాకు అర్థం కావటం లేదు.

(అంతరాయం)

Please go back to your seats. Please go backs to your seats. I am appealing to you to please go back to your seats.

(అంతరాయం)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 11.47 A.M)

(The House met again at 1.34 P.M and the Hon'ble Deputy Speaker was in the Chair.)

సభా కార్యక్రమము

(At this juncture, some of the Hon'ble Members belonging to TDP and YSRCP rushed to the Podium and began raising slogans.)

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

(కొందరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "జై సమైక్యాంధ్ర" అని రాసి ఉన్న ఆంధ్రప్ర దేశ్ చిత్ర పటంను పట్టుకుని అధ్యక్షస్థానంవైపు ప్రదర్శించగా, మరికొంతమంది ఆ చిత్ర పటంతో పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" "జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమరిది సీమాంధ్ర సభ్యులు "జై తెలుగు తల్లి, సమైక్యాంధ్రప్రదేశ్ వర్ధిల్లాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను తమ తమ స్థానాల్లోనే నిలబడి అధ్యక్ష స్థానంవైపు ప్రదర్శించారు)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు తెలంగాణా సభ్యులు "తెలంగాణా బిల్లుపై చర్చ జరపాలి" మరియు తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన కొందరు సభ్యులు "జై తెలంగాణా" అని రాసి ఉన్న ప్లకార్డులను తమ తమ స్థానాల్లోనే నిలబడి అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు)

MR. DEPUTY SPEAKER: Please sit down. Please resume your seats. Please sit down. I request to all the Floor Leaders to call their Members back to their respective seats. దయచేసి ఫ్లోర్ లీడర్స్ అందరికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీమీ సభ్యుల్ని వారి వారి స్థానాల్లో కూర్చోమని చెప్పాల్సిందిగా మీ అందరికీ కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నా ను. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షపార్టీకి సంబంధించినటువంటి ఫ్లోర్ లీడర్ శ్రీ నారా చంద్రబాబునా యుడు గారికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి విజయమ్మ గారికి, ఇటుపక్కన సభానా యకులు శ్రీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి గారికి అందరికీ కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఫ్లోర్ లీడర్స్ అందరికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీమీ సభ్యుల్ని వారి వారి స్థానాల్లో

కూర్చోమని చెప్పాల్సిందిగా మీ అందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అతి ముఖ్యమైనటువంటి బిల్లుపైన చర్చ జరిగేటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా సభ్యులందర్నీ కోరుతున్నాను. దయచేసి మీరు మీమీ స్థానాల్లో కూర్చోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. Please resume your seats. I request to all the Floor Leaders to tell their members to resume their respective seats.

(నినాదాలు కొనసాగింపు)

ఫ్లోర్ లీడర్స్ అందరూ కూడా మీ గౌరవ సభ్యులందరికీ కూడా చెప్పాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

All Floor Leaders, దయచేసి మీ సభ్యుల్ని కూర్చోమని చెప్పండి. దయచేసి మీ సభ్యులందర్నీ కూర్చోమని చెప్పండి so that I can give an opportunity to discuss on the Bill. దయచేసి కూర్చోండి.

(నినాదాలు కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: All Papers included in the agenda are deemed to have been Laid and Placed on the Table of the House.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

A copy in each of the Annual, Audit Reports of the Andhra Pradesh Urban Finance and Infrastructure Development Corporation Limited for the years 1997-1998, 1998-99, 1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003, 2003-2004, 2004-2005, 2005-2006, and 2006-2007, as required under Section 619(2) of the Companies Act, 1956, along with reasons for delay.

సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 6th January, 2014.

(Interruptions continued)

I request all the Members to resume their seats. Please resume your seats.

(Interruptions)

Now, the House is adjourned again to meet at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 1.38 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, 08th January, 2014.)